క్లుప్తంగా

పాపాహోం చిన్నారులు గొప్పగా రాణించాలి



ఆకట్టుకున్న పాపాహోం విద్యార్థుల ప్రదర్శన


అల్లిపురం : దాతల సహకారంతో నడుస్తున్న పాపాహోంలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులు చక్కగా చదువుకుని ఉత్తములుగా రాణించాలని పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ. రవిశంకర్ ఆకాంక్షించారు. సూర్యాబాగ్ దరి, పోలీస్ బ్యారెక్స్‌లో గల పాపాహోం 24వ వార్షికోత్సవం శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సీపీ హోంను క్రమశిక్షణతో నిర్వహిస్తున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.సుమిత శంకర్, డాక్టర్ అస్లాం ఆరిఫ్, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ ఎంఆర్‌ఎల్ రాధ, పాపాహోం అధ్యక్షుడు డి.సూర్యప్రకాశరావు, సంయుక్త కార్యదర్శి వీఎస్ ప్రకాశరావు, కోశాధికారి ఆర్‌సీ జైన్, ఉపాధ్యక్షుడు పంపాన వెంకటేశ్వరరావు, ఎం.వి.రాజశేఖర్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఉదయం ముఖ్య అతిథి క్రైం డీసీపీ టి.వెంకటరత్నం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఘనంగా రాచపోలమాంబ పరస



అల్లిపురం : జీవీఎంసీ పరిధి 32వ వార్డులో వెలసిన శ్రీ రాచపోలమాంబ అమ్మవారి పరస శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు నేరెళ్ల కోనేరు, ఏడుగుళ్ల స్లమ్, మార్కెట్‌రోడ్డు, బంగారమ్మమెట్ట, కర్ణాలవీధి, పీలావారివీధి, చలువతోట, అల్లిపురం మెయిన్‌రోడ్డు, కుమ్మరవీధి, దేవాంగుల వీధి తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

కనకమహాలక్ష్మికి క్షీరాభిషేక సేవ



క్షీరాభిషేక సేవలో సిరులతల్లి

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనక మహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయ దాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజ ప్రతి శుక్రవారం నిర్వహించనున్నట్టు ఈవో శిరీష తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షకుడు ముద్దాడ రమణ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా కులగణన



కులగణన చేస్తున్న సెక్రటరీ పీవీ కిరణ్‌కుమార్, వలంటీర్ ఆశియా తదితరులు

అల్లిపురం : జోన్–4 పరిధి 34వ వార్డు గౌరీవీధి సచివాలయం పరిధిలో కులగణన జోరుగా చేపడుతున్నారు. శుక్రవారం రాత్రి కూడా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి సర్వే కొనసాగించారు. ఈ సర్వే సంక్షేమ పథకాల అమలుకు దోహదపడతాయని సచివాలయ సెక్రటరీ పీవీ కిరణ్‌కుమార్ తెలిపారు. వలంటీర్లు ఆశియా, యామిని, గౌరీ పాల్గొన్నారు.

భక్త చైతన్య యాత్ర బృందానికి అభినందన సభ రేపు

ఏయూక్యాంపస్: తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దేవాలయాలను సందర్శిస్తూ నిర్వహణకు పలు సూచనలు అందిస్తున్న భక్త చైతన్య బృందానికి ఆదివారం సాయంత్రం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో అభినందన సభ నిర్వహించనున్నామని విశాఖ సమాచారం ప్రధాన సంపాదకుడు ఎస్.వీరభద్రరావు, పతంజలి యోగా కేంద్ర వ్యవస్థాపకుడు జి.వేదభాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు.



ప్రేమ సమాజంలో జెండా వందనం చేస్తున్న అధ్యక్షుడు బుద్ధా శివాజీ



పాతనగరం ఈద్గా ప్రాంగణంలో..



వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్న మన్యాల



జాతీయ జెండాలను ప్రదర్శిస్తున్న రవికుమార్, డాక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు

సర్వం.. త్రివర్ణ శోభితం

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా జనవరి 26ను జరుపుకుంటాం. దేశం యావత్తు జరుపుకునే ఈ జాతీయ వేడుకను ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, విద్యా కేంద్రాలతో పాటు సంస్థల్లో కూడా ఘనంగా నిర్వహించారు. దేశ స్వాతంత్య్రం కోసం అనేక త్యాగాలు చేసిన నాటి నేతలను స్మరించుకున్నారు. ఈ నేపథ్యంలో వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

- ఊరూవాడా ఘనంగా గణతంత్ర వేడుకలు
- నాటి నేతల త్యాగాలను స్మరించుకున్న చిన్నాపెద్దా



జిల్లా కోర్టులో జరిగిన గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ తదితరులు



వీఎంఆర్డీఏ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ మల్లికార్జున, జాయింట్ కమిషనర్ రవీంద్ర, సెక్రటరీ కీర్తి

డాబాగార్డెన్స్ : గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నియోజకవర్గం పరిధి పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల జెండా మెరిసింది. పలు కార్యాలయాలు, పాఠశాలలు, విద్యా సంస్థలు, వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. త్రివర్ణ పతాకాలతో యువత, చిన్నారులు వీధుల్లో సందడి చేశారు.

ప్రేమసమాజంలో..

ప్రేమసమాజం పాఠశాలలో అధ్యక్షుడు బుద్ధా శివాజీ జాతీయ జెండా ఎగుర వేసి గౌరవ వందనం సమర్పించారు. స్కూల్ కమిటీ చైర్మన్ ఉప్పల భాస్కరరావు, కరస్పాండెంట్ ఎం. రాంజీ, కార్యదర్శి కె. హరిమోహన్, కోశాధికారి ఎంవీకే గుప్త, సంయుక్త కార్యదర్శి సురేష్‌కుమార్, గౌరీప్రసాద్, కార్యవర్గ సభ్యులు కోన జగదీశ్వరరావు, పి. గణపతిరావు, భగవత్ పరమేశ్వర్, కేకేఎం లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు కె. రామలక్ష్మి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. కృష్ణారావు, స్కూల్ అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద ఆశ్రమంలో..

పాతనగరంలోని స్వామి వివేకానంద స్వచ్ఛంద సంస్థలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యుడు మక్సూద్ అహ్మద్ పాల్గొని జెండా వందనం చేశారు. సంస్థ కార్యాలయం నుంచి లక్ష్మీటాకీస్ జంక్షన్ వరకు జాతీయ జెండాతో ప్రదర్శన నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు అప్పారావు, సభ్యులు, ట్యూషన్ పిల్లలు పాల్గొన్నారు.

ముస్లిం ఈద్గా ప్రాంగణంలో..

పాతనగరంలో గల ఈద్గా ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాక్లెట్లు, స్వీట్లు అందజేశారు. దారుల్ హిక్మ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హాజీ, అంబుసరంగ్ మసీద్ కమిటీ సభ్యుడు అబ్దుల్ రావూఫ్, పెద్ద సంఖ్యలో హిందూ, ముస్లింలు పాల్గొన్నారు.

ఉమెన్స్ కళాశాలలో..

విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శోభారాణి త్రివర్ణ పతకాన్ని ఎగురవేశారు. కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్స్ పేరెడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నృత్య రూపకాలు, క్రీడా విన్యాసాలు, దేశభక్తి గీతాలు ఆలపించారు. ప్రతిభ చూపిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మి, ఐక్యూసీ కో ఆర్డినేటర్ డి. అరుణపద్మ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ఆటోస్టాండ్ వద్ద..

కలెక్టర్ కార్యాలయం రావి దుర్గా గణపతి ఆటోస్టాండ్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు మన్యాల శ్రీనివాస్ జెండా ఎగురవేశారు. పిల్లలకు మిఠాయిలు, పుస్తకాలు అందజేశారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. బొండాడ వెంకట్రావు, కట్టా శ్రీను, సారిపిల్లి వెంకు, కిలాని వెంకటేష్, కొల్లిమల్ల నరసింగరావు, ఇల్లపు శ్రీను, రామిసెట్టి కిరణ్, వద్దాది శివ, ఉమా మహేష్, కొండబాబు పాల్గొన్నారు.

ఏవీఎన్ కళాశాలలో..

ఏవీఎన్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆదీప్ భానోజీరావు, ప్రిన్సిపాల్ మొజ్జాడ సింహాద్రినాయుడు, జి. శంకరనారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, ఏవీఎన్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ మురళి, కెప్టెన్ జి. రామారావు, కెప్టెన్ ప్రసన్నకుమార్, జి సునీత, పైడి రజని, ఎన్‌సీసీ అధికారులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

లీగల్ సెల్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ కొణతాల శ్రీనివాస్ నేతృత్వంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జి. ఈశ్వరరావు, రాజు, ఎస్. హరి, గాయత్రీదేవి ట్రస్ట్ సభ్యులు కె. హరిత, స్వాతి, మంగ తదితరులు పాల్గొన్నారు.

ఆడియో గీతం విడుదల..

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యూవీఆర్ ఆర్ట్స్ అధినేత, రచయిత జైసింహా తన చిన్ననాటి మిత్రులు, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ టి. సింహాచలం, నరేంద్ర చేతుల మీదుగా ఆడియో గీతాన్ని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. రచయిత జైసింహా మాట్లాడుతూ తాను ఇప్పటి వరకు 13 పాటలు రాసానని చెప్పారు. దీనికి ప్రతాప్ అండ్ శ్యామ్, రాజానంద్ సంగీతం, పడాల సురేష్, కల్యాణ్ మోహన్ గీతాలాపన చేశారు. ఈవీఆర్ ఆర్ట్స్ అధినేత ఈవీ రామ్‌నాథ్‌శాస్త్రి, జీఆర్‌కే అధినేత డి. ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి చికిత్సాలయంలో..

మహారాణిపేట : ప్రకృతి చికిత్సాలయంలో శ్రీ గాయిత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ ఆకాడమీ ఆధ్వర్యంలో అధినేత డాక్టర్ ఎస్.లక్ష్మీనారాయణ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంపిణీ చేశారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. జాతీయ అవార్డు గ్రహీత ఆర్.రవికుమార్, డాక్టర్ ఎస్.శ్రీలక్ష్మి, గాయిత్రి, వీధి విక్రయదారుల సంఘం నాయకులు అప్పలనాయుడు, ఎస్.కె.ఆలీ, శివప్రసాద్, కొండమ్మ, బంగారమ్మ, కె.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో..

కలెక్టరేట్ ఆవరణలో ప్రభుత్వ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల సందర్భంగా సంఘం గౌరవ అధ్యక్షుడు ఒమ్మి పెద్దారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు నమ్మి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈగల శ్రీనివాసరావు, కోశాధికారి ఉప్పిలి చిన్నారావు, మాజీ అధ్యక్షుడు నమ్మి సూర్యారావు, హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు వి.నాగేశ్వరరావు, డైరెక్టర్లు ఆర్.జోగినాయుడు, కిలాని అప్పారావు, సంఘం నాయకులు బంధం లోకేశ్వరరావు, లోకేశ్వరరావు, సత్తిబబు, ముద్దాడ శివశంకర్, సీతారాం, ఐ.ఆనంద్, దువ్వి అప్పలరాజు, ఎస్.ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీడీ స్కూల్లో..

జీవీఎంసీ 30వ వార్డు ఎంవీవీ స్కూల్లో గణతంత్ర దినోత్సవం వార్డు కార్పొరేటర్ కోడూరు అప్పలరత్నం ఆధ్వర్యంలో జరిగింది. ఆమె జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పెంటపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో..

కేజీహెచ్‌లో సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన థింసా నృత్యాలు, దేశభక్తి గీతాలు అలరించాయి. 75 మంది ఉద్యోగులకు సూపరింటెండెంట్ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. డిప్యూటీ సూపరింటెండెంట్లు డాక్టర్ డి.రాధాకృష్ణ, డాక్టర్ వి.రవి, డీసీఎస్‌ఆర్‌ఎంవో డాక్టర్ లక్ష్మీతులజీ, అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్. శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీలో..

ఆంధ్రా మెడికల్ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రతిభ కనబరిచిన 150 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సముద్ర జలాల్లో..

భారతీయ మత్స్య పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మత్స్య దర్శిని నౌకలో ముఖ్య అధికారి డి.భామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఫిషింగ్ హార్బర్ జెట్టీ, మత్స్య షికారీ నౌకలో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

మెరిట్ సర్టిఫికెట్ అందజేత..

కోస్టల్ వారియర్స్ సెక్యూరిటీ అండ్ ఫెసిలిటీ మేనేజిమెంటు గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ భద్రగిరి శ్రీరామ్‌కు కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో మెరిట్ సర్టిఫికెట్ అందజేశారు.

మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో..

సీతమ్మధార : గణతంత్ర వేడుకల సందర్భంగా మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌లో సంస్థ వ్యవస్థాపకుడు, ఏపీ ప్రభుత్వ సలహాదారు (స్కిల్ ట్రెనింగ్ అండ్ జాబ్ ఫెయిర్) గాది శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం జరిగింది. అనంతరం రక్తదానం చేసిన విద్యార్థులు, ఉద్యోగులకు సర్టిఫికెట్లు అందజేశారు. బ్లడ్ బ్యాంకు ఆర్గనైజర్ రాజేష్, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో..

అల్లిపురం : రామ్‌నగర్‌లో గల హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పోలీస్ కంప్లైంట్ అథారిటీ చైర్మన్ వరప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు

34వ వార్డులో..

వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో కొబ్బరితోటలో గల శ్రీ నూకమాంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ వేషధారణలో అలరించిన బాలుడిని ఆమె అభినందించారు. లండా రమణ, లింగం శ్రీనివాసరావు, దూడ అప్పారావు, శ్రీ నూకమాంబ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యాణంగి వేణు, చెవ్వేటి అప్పారావు, మొయ్యేటి తాతబ్బాయి, టి. కనకరాజు, కె. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ సెక్రటరీకి అవార్డు..

గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉడ్‌యార్డ్ స్ట్రీట్ సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రేణుకకు కలక్టర్ ఎ.మల్లికార్జున అవార్డు అందించి అభినందించారు. ఈ మేరకు సచివాలయ సిబ్బంది ఆమెను అభినందించారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

అల్లిపురం సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, కార్యవర్గ సభ్యులు ఎ.విమల, జి.ఎస్.జె. అచ్యుతరావు, ఎస్.కె.రెహమాన్, ఎం.మన్మథరావు, క్షేత్రపాల్ రెడ్డి, ఏఐటీయూసీ వీపీటీ ప్రధాన కార్యదర్శి మసేను తదితరులు పాల్గొన్నారు.

ఎంజీఎం హైస్కూల్లో..

డాబాగార్డెన్స్‌లో గల మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్‌వీవీఎస్ నాగభూషణం అధ్యక్షతన గణతంత్ర వేడుకలు జరిగాయి. రోటరీ క్లబ్ అధ్యక్షులు మణిమాల, వినయ్‌గాంధీ, అల్లూరి విజ్ఞాన కేంద్రం సభ్యులు కామేశ్వరరావు పాల్గొన్నారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో..

వెంకటేశ్వరమెట్ట శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యంలో అధ్యక్షుడు భీశెట్టి శ్రీను, కార్యవర్గ సభ్యులు కోరిబిల్లి త్రినాథ్, శరగడం మోహనరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఎఫ్‌ఎస్‌ఐ కార్యాలయంలో..

ఫిషింగ్ హార్బర్ రోడ్డులో ఉన్న ఎఫ్‌ఎస్‌ఐ కార్యాలయంలో ముఖ్య అధికారి డి.భామిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

డాక్టర్ జయలక్ష్మికి పురస్కారం..

కంచరపాలెం : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి డాక్టర్ పి.కె. జయలక్ష్మి 'బోధనా–సాహితీ' రంగాల్లో అంకితభావంతో పని చేస్తున్నందుకుగాను కలెక్టర్ మల్లికార్జున్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు.

జిల్లా కోర్టులో..

విశాఖ–లీగల్ : జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేశారు. జిల్లా న్యాయవాదుల సంఘం జిల్లా అధ్యక్షుడు చింతపల్లి రాంబాబు, సంఘం కార్యదర్శి పైలా శ్రీనివాసరావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎస్.కృష్ణమోహన్, పి.నర్సింగరావు, బైపా అరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కె.రామజోగ్యేశ్వరావు, న్యాయవాదులు, న్యాయమూర్తులు, సిబ్బంది పాల్గొన్నారు.



స్వామి వివేకానంద సంస్థలో జాతీయ జెండా ఎగురవేసిన డాక్టర్ జహీర్ అహ్మద్



కలెక్టరేట్‌లో జెండా ఎగరేస్తున్న ఒమ్మి పెద్దారావు



కలెక్టర్ ద్వారా అవార్డు అందుకుంటున్న రేణుక



రక్తదాన శిబిరం ప్రారంభించిన ఏపీ ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి



దండుబజార్ స్కూల్లో మాట్లాడుతున్న కార్పొరేటర్ అప్పలరత్నం



నూకమాంబ సేవా సంఘం వద్ద జెండా ఎగరేస్తున్న కార్పొరేటర్ పద్మావతి



జెండా ఎగరేస్తున్న జేవీ సత్యనారాయణమూర్తి



అల్లిపురం కాశ్యప్ స్కూల్లో చిన్నారుల ప్రదర్శన



సముద్ర జలాల్లో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ముఖ్య అధికారి భామిరెడ్డి



వేడుకల్లో పాల్గొన్న కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అశోక్‌కుమార్, వైద్యులు



ఏఎంసీలో జెండా ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిబాబు

ముఖ్యమంత్రి సభకు 'సిద్ధం' కండి

అల్లిపురం : శనివారం సంగివలస దగ్గర జరిగే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సభకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని 33,34,35,41 వార్డుల మండల అధ్యక్షుడు కర్రి నీలకంఠం పిలుపునిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన నాలుగు వార్డుల కార్యకర్తల సమావేశంలో ఆయనతో పాటు పార్టీ సీనియర్ నాయకుడు బొడ్డేటి ప్రసాద్ పాల్గొన్నారు. కార్యకర్తలు శనివారం ఉదయం 10.30 గంటలకు బయలు దేరాలని సూచించారు.సమావేశంలో కొడమంచిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి..

కంచరపాలెం : భీమిలిలో శనివారం జరగనున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభను విజయవంతం చేయాలి జీసీఎస్ అర్బన్ క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ కోరారు. 41వ వార్డు జ్ఞానాపురం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. జోన్–5 కార్యాలయం ఆవరణ నుంచి బస్సులు బయలుదేరుతాయన్నారు.



మాట్లాడుతున్న బొడ్డేటి ప్రసాద్, కర్రి నీలకంఠం

ఎన్ని పార్టీలొచ్చినా జగనన్న గెలుపు ఖాయం..

దాబాగార్డెన్స్ : భీమిలి సంగివలసలో 2024 ఎన్నికల శంఖారావం పూరించనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి 'సిద్ధం'కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ శుక్రవారం నగర పరిధిలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీ అనంతరం జానకీరామ్ మహానేత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ని పార్టీలు కలిసినా.. జగన్‌మోహన్‌రెడ్డి విజయం ఖాయమన్నారు. ఇటీవల ఫిషింగ్ హార్బర్‌లో సంభవించిన అగ్నిప్రమాదంలో దగ్ధమైన బోట్లకు వెంటనే స్పందించి రూ.7 కోట్ల 50 లక్షలు అందజేసిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. సిద్ధం కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.



ర్యాలీ అనంతరం మాట్లాడుతున్న జానకీరామ్

వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ

ఏయూ క్యాంపస్: ఆంధ్ర విశ్వవిద్యాలయం డీపీఐఐటీ–ఐపీఆర్ చైర్, సెంటర్ ఫర్ ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్, ఆ–హబ్ సంయుక్తంగా ఈ నెల 29న నిర్వహించనున్న ఒకరోజు వర్క్‌షాప్–ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పోస్టర్‌ని ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి తన కార్యాలయంలో శుక్రవారం విడుదల చేశారు.

భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి

సీతమ్మధార : వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న వారిని ఓడించడం ద్వారా మాత్రమే భారత రాజ్యాంగాన్ని కాపాడుకోగలమని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు అన్నారు. రిపబ్లిక్ డే సందర్భంగా సంయుక్త కిసాన్‌మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుంచి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ దేశ సంపదను అంబానీ, అదానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. కార్మిక, ప్రజా, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16వ తేదీన పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌లో అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్, ఐఎఫ్‌టీయూ కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు, పీవోడబ్ల్యు కార్యదర్శి ఎం.లక్ష్మి, సీపీఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, జిల్లా నాయకులు బి.జగన్, ఎం.సుబ్బారావు, పి.మణి తదితరులు పాల్గొన్నారు.